## 97. (185)

"అనుదినము ఆయన మా భారము భరించుచున్నాడు" కీర్తనలు 67:19

పల్లవి: అనుదినము మా భారము - భరించే దేవా అనిశము నీ మేళ్ళతో
- నింపుచున్నావు

1. సన్నుతించు మనిశము - నా ప్రాణమా యేసుని
పరిశుద్ధ నామమును - పొగడు మెప్పుడు
ఒంటె బరువు దీవెనలు - వీపున మోపె ॥అను॥

2. నా శరీరమున ముల్లు - బాధ పరచుచుండగా
వేదనతో వేడగా - ధైర్యమిచ్చితివి
నా కృప నీకెల్లప్పుడు - చాలునంటివి ॥అను॥

3. అపరాధముతో మేము చిక్కుకొని యుండగా
నీ రక్తముచే మమ్ము - విమోచించితివి
నీదు కృపా మహదై - శ్వర్యంబును బట్టి ॥అను॥

4. అన్నిటిలో నెప్పుడు - సకల సంపదలతోను
సమృద్ధితో మమ్ములను - సాకుచుంటివి
కృపా క్షేమములను మాపై - కుమ్మరించితివి ॥అను॥

5. సర్వ వేళల సంతృప్తిని - నేర్పినావు మాకిల
సకలంబును చేయుటకు శక్తి నిచ్చితివి
బలపరచుము నిన్ను బట్టి - బలుడగు దేవా ॥అను॥